17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 30 డిసెంబర్ 2023 : పేజీలు 8

## కాంగ్రెస్ హయాంలో

# అందరికి న్యాయం

- ప్రజా పాలనలో అన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అభయహస్తం పథకాలతో పూర్తి లబ్ధి చేకూరుతుంది
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన కార్యక్రమంలో ఏలాంటి పైరవీలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అభయ హస్తం పథకాల్లో పూర్తి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం బంజారహిల్స్‌లోని వార్డు ఆఫీస్‌వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురువారంనుంచి,జనవరి,6వ తేదినుంచి అభయహస్తంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని,ప్రజలకు ఏలాంటి అనుమానాలు సందేహాలు ఉన్న అధికారులను అడగాలని, ఏలాంటి ఆధారాలు లేకున్నా దరఖాస్తులను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుందన్నారు. కొత్త రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పదేళ్ళ తర్వాత అధికారం ఇచ్చారని,ఇచ్చిన హామీల మేరకు అమలు చేయుటకు ప్రజలవద్దకు పాలన పేరుతో బృహత్తరమైన మిగతా 2లో

## అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీల్లో మన విద్యార్థులు

హయత్ నగర్ మేజర్ న్యూస్: ఇటీవల నేపాల్ దేశంలో జరిగిన జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో ఎల్బీ నగర్ నియోజవర్గానికి చెందిన లాస్య, శరత్ కళ్యాణ్ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే వారిని అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచిపేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకోజు కృాఎష్ణమాచారి, నిష్కాంత్ రెడ్డి, కోచ్ నందు, ఉమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ తిప్పలు

- వనస్థలి మీ సేవ కేంద్రం వద్ద జనం బారులు
- తాకిడి తట్టుకోలేక గేట్లు మూసేసిన మీసేవ నిర్వాహకులు
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, మహిళలు
- విషయం తెలుసుకొని సెంటర్‌ను సందర్శించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి
- ఇబ్బందులు లేకుండా కౌంటర్‌లు పెంచాలన్న కార్పొరేటర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రభుత్వం తలపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల కు ఆదార్ తప్పని సరి కావడంతో ఆధార్ అప్‌డేషన్ కోసం జనం బారులు తీరుతున్నారు. ఆధార్ అప్‌డేషన్ కోసం వనస్థలిపురంలోని మీ సేవ సెంటర్‌కు జనం పెద్ద ఎత్తున బారులు తీరుతున్నారు. ఉదయం నుంచి క్యూలైన్‌లో ఉండి ముందుగా టోకెన్ తీసుకున్న వారికి సాయంత్రానికి సమయం వస్తుంది. అప్‌డేషన్ కోసం జనం ఎక్కువ సంఖ్యలో రావడం వస్తున్న జనం తాకిడికి అనుగుణంగా కౌంటర్‌లు లేక పోవడం మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం పెద్ద ఎత్తున జనం రావడం వచ్చిన జనాన్ని పోలీసులు సైతం కంట్రోల్ చేయలేక పోవడంతో మీసేవ నిర్వాహకులు గేటుకు తాళం వేసి లోపల ఉన్న వారికి మాత్రమే ఆదార్ అపడేషన్ చేస్తున్నారు. కొంతమంది ప్రహరీ గోడలు దూకి లోనికి వెళ్లడం, కొంత మంది పైరవీలతో లోనికి మిగతా 2లో

## మధ్యవర్తులను నమ్మి

# మోసపోవద్దు

**ప్రజల దరఖాస్తులను అధికారులు స్వీకరించాలి**

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా పాలన ప్రజలందరికీ కోసం ప్రవేశపెట్టిందని ఏ ఒక్కరి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని వార్డ్ కార్యాలయంలో మిగతా 2లో

# నన్ను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

## కూకట్ పల్లి అగ్రగామిగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్పల్లి ఆర్ఆర్ నగర్ కాలనీ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ను ప్రారంభించి ఇంకా పెండింగ్లో ఏమైనా పనులను ఉన్నా సత్వరమే పూర్తి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కేవలం బోయినపల్లి నుంచి 20,000 మెజారిటీతో ప్రజలు ఆదరించారంటే వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజలందరూ ఒక తమ్ముడు, అన్నవలె భావించి వారి కుటుంబ సభ్యునిగా నన్ను చూసుకుంటున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# అమీర్ పేట మెట్రో స్టేషన్లో మొదటి గోల్డ్ ఎటిఎం ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మెట్రో రైల్ ప్రయాణికులకు గోల్డ్ ఎటిఎం అందుబాటులోకి వచ్చింది. గోల్డ్ సిక్కా కంపెనీ హైదరాబాద్ అమీర్ పేట్ మెట్రో స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మొదటి గోల్డ్ ఎటిఎం శుక్రవారం నుంచి అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ ఏటీఎం మెషిన్ ని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి విజయ రెడ్డి ప్రారంభించారు ప్రారంభోత్సవం సందర్భంగా కంపెనీ సీఈఓ తరుజ్ మాట్లాడుతూ కొత్త వెర్షన్ ఎటిఎం ఒక్క ఫీచర్స్ ని తెలియ చేసారు. కొత్త వెర్షన్ నుండి కొనుగోలు దారుని వీలుని బట్టి వారు గోల్డ్ మరియు సిల్వర్ కోయిన్స్ ని కొనుగోలు చేసుకోవచ్చు. ఈ ఎటిఎం ద్వారా గోల్డ్ మరియు 10-సిల్వర్ కోయిన్లను వారి డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్స్ ద్వారా కానీ యూపీఐ ద్వారా కానీ కొనుగోలు చేయవచ్చు. వైజాగ్ లోని బ్యూటీ వరల్డ్ ఏ సంస్థతో మొదటి ఎటిఎంకు అగ్రిమెంట్ జరిగిందని తెలియ చేసారు. అంబికా బర్మన్ మాట్లాడుతూ మీడియా వారికి మరియు కస్టమర్లకు వారి సలహాలకు కృతజ్ఞతలు తెలియ చేసారు. ఫణి ప్రతాప్ మాట్లాడుతూ సంస్థ తన రిసోర్సెస్ ని ఎక్కువగా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ మీద ఫోకస్ చేస్తోందని మరియు ఈ ఎటిఎం ఇంకా అందరికి ఉపయోగపడేలా డెవలప్మెంట్ జరుగుతోందని తెలియజేశారు. ముందుముందు మరిన్ని ఫీచర్స్ తో కొత్త వెర్షన్స్ తీసుకు వస్తామని తెలియ చేశారు. డా. ప్రవీణ్



ఎక్స్-యుగ టెక్నాలజీస్ తరువున మాట్లాడుతూ గోల్డ్ సిక్కాతో అనుబంధం గర్వ కారణమని, ఇక రాబోయే ఎటిఎంలలో మరిన్ని ఫీచర్స్ వస్తాయని తెలిపారు. ఎటిఎం ద్వారానే వీఆర్ టెక్నాలజీ ద్వారా కొనుగోలు దారులు కొనవచ్చని తెలిపారు. షీలా బ్యూటీ వరల్డ్ తరువున మాట్లాడుతూ ఈ ఎటిఎం వారికి బాగా నచ్చిందని, వైజాగ్ లో ఇది త్వరలో లాంచ్ అవుతుందని తెలిపారు.

# సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభను కనబర్చిన వివేకానంద హైస్కూల్ విద్యార్థులు

## విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆకట్టుకున్న విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన వివేకానంద హైస్కూల్‌లో శుక్రవారం రెండు రోజుల సైన్స్ ఏగ్జిబిషన్ కార్యక్రమం పాఠశాల చైర్మన్ కమలేష్ కమలకుమారి ,కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సైన్స్ ఏగ్జిబిషన్ ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రొ. మనోజ్‌కుమార్ పాల్గొని ఏగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారభించారు. ఈ కార్యక్రమంలో సి.బి.ఐ.టి. డైరెక్టర్ భాస్కర్‌రెడ్డికూడ పాల్గొని విద్యార్థులు ఎంతో శ్రమించి తయారు చేసిన పలు స్టాల్స్‌ను ఎంతో శ్రద్ధగా తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు సైన్స్ ఏగ్జిబిషన్‌లో విభిన్న రకాల స్టాల్స్‌ను తయారుచేసి, వాటి పనితీరు గురించి ప్రదర్శనను తిలకించేందుకు వచ్చిన ప్రతినిధులకు ప్రత్యేకంగా తగిన అవగాహన కల్పించారు. సైన్స్ ఏగ్జిబిషన్‌ల ప్రదర్శనలవల్ల విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకు,వారిని మరింత ప్రోత్సహించేందుకు ఎంతో వీలుకలుగుతుందన్నారు. హైస్కూల్ స్థాయిలో విద్యార్థులు ప్రదర్శించే సైన్స్ ప్రదర్శనలే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా,విభిన్న రంగాల్లో ప్రతిభను కనబర్చేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పలు స్టాల్స్......**

సైన్స్ ఏగ్జిబిషన్‌లో చంద్రయాన్ రాకెట్ ప్రయోగం స్టాల్ ఎంతో ఆకట్టుకుంది. తెలుగు విభాగంలో మన పండుగలు,మన ఊరు,రామ సేతు,గ్రామాల వేడుకలు,తోలు బొమ్మలాటలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గణిత విభాగంలో అప్లికేషన్ ఆఫ్ ట్రిగ్నామెంట్రీ,ట్రిగ్నామెంట్రిక్ పార్కు,పైథాగరస్ మొదలగునవి ప్రదర్శించారు.సాంఘిక విభాగంలో ఇండియా ఫిజికల్ ఫీచర్స్, ఇవాల్యూషన్ ఆఫ్ మని వాల్కనో వల్ల కలిగే భూములు,రకాలు,ఆఫ్రికా ఫిజికల్ ఫ్యూచర్,సింగరేణి కోల్ మైన్స్,పోలార్ రీజన,ఇండియన్ కాన్సిట్యూషన్,సిరిపురమ్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు,లేయర్సు ఆఫ్ ఏట్ మాస్టు ఫియర్ ప్రదర్శనలు,హిందీ విభాగంలో మన తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు,దీపావళి పండుగ సంబరాలు,వర్ణమాల,భాషా భాగములు ప్రదర్శనలు ఉంచారు. ఇంగ్లీషు విభాగంలో ఫైవ్ పియస్ ఇన్ ఏ పాడ్,పార్ట్స్ ఆఫ్ స్పీచ్,జెండర్,టైప్స్ ఆఫ్ సెంటన్స్,నర్సరీ,ఎల్.కె.జి.,యు.కె.జి.లు ఒక దాన్ని మించి ఒకటి అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాతోపాటు పాఠశాల టీచర్లు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆధార్ తిప్పలు

**మొదటి పేజీ తరువాయి :**వెళ్లి పనులు చేసుకుంటున్నారని తాము పిల్లలతో క్యూలైన్‌లో ఉండి ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని పలువురు మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. అవసరాన్ని బట్టి కౌంటర్‌లను పెంచాల్సిన మీసేవ నిర్వాహకులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కూడా చోద్యం చూస్తున్నారని కాలనీల వాసులు ఆరోపిస్తున్నారు.

**అవసరాన్ని బట్టి కౌంటర్‌లు పెంచండి : కార్పోరేటర్ లచ్చిరెడ్డి**

వనస్థలిపురం మీసేవ కేంద్రం వద్ద పెద్ద ఎత్తున జనం బారులు తీరారని, మీసేవ నిర్వాహకులు గుటుకు తాళం వేశారన్న విషయంతెలుసుకున్న బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మీ సేవ కేంద్రం వద్దకు వెళ్లి విషయాన్ని అడిగి తెలుసుకొని ప్రజలంతా క్యూలైన్లలో వెళ్లే విధంగా చూడాలని అక్కడే ఉన్న పోలీసులకు సూచించారు. మీ సేవ నిర్వాహకులు కేంద్రానికి వస్తున్న జనం తాకిడికి అనుగుణంగా కౌంటర్‌లు పెంచాలని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేసిన విధంగా ఆదార్ అప్‌డేషన్ కోసం మరి కొన్ని ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ లచ్చిరెడ్డి తెలిపారు.

# మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

**మొదటి పేజీ తరువాయి :**

ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రం ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా చూడలని, దరఖాస్తు చేసుకోదలచిన వారు తమ డివిజన్లలో ఏర్పాటుచేసిన కార్యాలయం ప్రత్యేక కౌంటర్ల లో వారికి కావలసిన పథకానికి సంబంధించినవి దరఖాస్తు ద్వారా అక్కడికక్కడే అధికారులకు ఇచ్చి రసీదు పొందాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కలిపించాలని అన్నారు. మంచినీరు అందించాలని శాంతి భద్రతలు విషయంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని , ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఈ కార్యక్రమం పై విస్తృాఎతంగా అవగహన కలిపించాలని, అర్హులైన వారందరికీ , నిజమైన లబ్ధిదారులకు , పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడలసిన బాధ్యత మన అందరి పై ఉంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రతి డివిజన్ కి నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్ , రమేష్, నిరంజన్ , కటిక రవి ,సంగారెడ్డి, కాలనీ వాసులు, కార్యకర్తలు సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో అందరికి న్యాయం

**మొదటి పేజీ తరువాయి :**కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హతను బట్టి లబ్ది జరుగుతుందని,ఏలాంటి పైరవీలకు తావులేదని ఏలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు దరఖాస్తులు తీసుకుంటారని,ఆరు గ్యారంటీలతోపాటు మిగతా సమస్యలపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. హైదరాబాద్ నగరంలో 150 వార్డులకుగాను నాలుగు లొకేషన్లలో మొత్తం 600 కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,హైదరాబాద్ నగరం ఆదర్శంగా ఉండేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను కోరారు. ప్రజాస్వామ్యంలో అధికారం మారడం సహసమని ఆయన తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రసంగిస్తూ జిహెచ్ఎంసి నుంచి కొత్త ప్రభుత్వానికి అన్ని విషయాల్లో పూర్తి సహకారం ఉంటుందని,ప్రజా పాలన ఎంతో మంచి కార్యక్రమం అయినందున,అన్ని పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేయాలన్నారు. అనుమానాలను పూర్తిగా నివృత్తి చేస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని అనుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఖైరతాబాద్ ఏమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలును 100 రోజుల్లో పూర్తి చేయాలని,అభయహస్తం దరఖాస్తులో రేషన్ కార్డులు లేదని గత ప్రభుత్వ కాలంలో గృహలక్ష్మి పథకంకింద 3ఏవల మందికి మూడు లక్షల చొప్పున మంజూరు కాగా, ఏన్నికల కోడ్ ఉన్నందున లబ్దిదారులకు చెక్కులను అందించలేకపోయినట్లు ఆయన చెప్పారు. నూతన ప్రభుత్వం ఈ పథకానికి అదనంగా మరో రెండు లక్షలు మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి దరఖాస్తుకు రేషన్‌కార్డు ముఖ్యం కాదని, రేషన్ కార్డుల జారీపై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో అందరు భాగస్వామ్యంఅయి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా జోనల్ కమీషనర్ వేంకటేష్ ధాత్రే,కాలుష్య నియంత్రణ బోర్డు సెక్రెటరి మెంబర్ కృష్ణ ఆదిత్య,డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి,ఎస్.ఈ. రత్నాకర్, ఈ.ఈ. విజయసాయిరెడ్డి,ఏ.ఎం. అండ్ డి.హెచ్.ఓ. తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ హామీపై హర్షం వ్యక్తం చేసిన ఆళ్ళ రామకృష్ణ

**- జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తేనే ఓబీసీలకు నిజమైన సామాజిక న్యాయం.**

**- అఖిల భారత ఓబీసి హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ వెల్లడి**

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : 2024 లోక్ సభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే దేశంలో కుల గణనను నిర్వహించాలన్న తమ పార్టీ నిర్ణయాన్ని కాంగ్రెస్ అధినేత రాహుల్ వునరుద్ఘాటించడం పై అఖిల భారత ఓబీసి హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ళ రామకృాఎష్ణ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తే ఓబీసీలకు నిజమైన సామాజిక న్యాయం దక్కుతుందని ఆయన తెలిపారు.ఈమేరకు బషీర్బాగ్లోని వారి కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆళ్ళ రామకృాఎష్ణ మాట్లాడారు.ఓబీసీలు అన్ని రంగాల్లో తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిసికూడా, కులగణన కోసం పెరుగుతున్న డిమాండ్ పై బీజేపి నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందని ఆయన ప్రశ్నించారు.ఓబీసీ కుల గణన చేస్తామని హామీ ఇచ్చి, నిర్వహించక మోసానికి గురిచేసిన బీజేపి వచ్చే లోక్సభ ఎన్నికల్లో ఓబీసి ప్రజం ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.బిట్రీష్ ఇండియాలో 1931 లో చివరి ఓబీసి జనాభా గణన నిర్వహించబడిందని ,జనాభాలో వారి వాటా 52% గా గుర్తించారని ,యుపిఏ ప్రభుత్వ హయాంలో 2011లో సామాజిక ఆర్థిక మరియు కుల గణనను నిర్వహించినప్పటికి అది తప్పులతో కూడిన డేటాగా తేల్చి బీజేపి ప్రభుత్వం బహిరంగపరచలేదని చెప్పారు.ఓబీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించే విధానం 1931 జనాభా లెక్కల డేటా ఆధారంగా 1990 నుండి నేటికి కొనసాగుతుందని చెప్పారు.,ఈ కాలం చెల్లిన డేటా ఆధారంగా ఓబీసి జనాభా యొక్క ప్రస్తుత సామాజిక ఆర్థిక స్థతిని ఖచ్చితంగా సూచించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏండ్లు గడుస్తున్న దేశంలో కుల గణన జరగక ఓబీసీలు వారి జనాభాకు అనుగుణంగా ప్రయోజనాలను పొందక పోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారనివ వాపోయారు. ఓబీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు వెంటనే ఇవ్వాలని 2021 సంవత్సరంలో తాను సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసానని గుర్తు చేశారు.దీని పై వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, దేశంలో కులగణన చేపట్టడం కుదరదని మరియు అసాధ్యమని నిరాకరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి,జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రయోజనాలు సామాజిక , ఆర్థిక అసమానతలను పరిష్కరి ంచడంలో విజయవంతమైన విషయం ఆ రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.



కులగణన యొక్క ప్రాయుఖ్యతను బలపరుస్తూ సుప్రీం కోర్టు తమ నిర్ణయాన్ని అనేక మార్తు వెల్లడించినా కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం ఆందోళణకరమైనది మరియు అధికారిక గణాంకాల విశ్వసనీయతను దెబ్బదీస్తుందని అన్నారు.దేశంలో సమర్థవంతమైన సంక్షేమ చర్యలు తీసుకోవడానికి జనాభా కులగణన అత్యంత అవసరమని,కుల ప్రాతిపదికన జనాభా గణనకు కట్టుబడి ఉండే పార్టీలకే ఓబీసీల మద్దతు ఉంటుందని ఆళ్ళ రామకృాఎష్ణ స్పష్టం చేశారు.

# ప్రజల వద్దకే పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజల వద్దకే ప్రజాపాలన అని ప్రజాపాలన ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ కోరారు. శుక్రవారం ప్రజా పాలనా కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు బాగా మీరు వార్డ్ కార్యాలయంలో ఉప్పల విద్యా కల్పన ఏకంత్ గౌడ్, ఏకాంత్ గౌడ్ దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలు కింది స్థాయి వరకు చేరేదాకా తీసుకెళ్తామన్నారు. అదేవిధంగా ఎవరికీ ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. 6 గ్యారెంటీ పథకాలే కాకుండా ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే జనరల్ కౌంటర్ ద్వారా మీరు దరఖాస్తు చేయాలనీ అన్నారు. దరఖాస్తు పారం లో తప్పులు లేకుండా చూసి నింపాలని అన్నారు. అధికారులు ప్రజలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 6 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాడి యాదగిరి ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, శృావతి గౌడ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆహుతులను ఆలరించిన రుక్మిణీ కళ్యాణం ప్రవచన సప్తాహం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎన్జీఓస్కాలనీలోని శ్రీ చంద్ర కళా వేదికపై జరుగుతున్న ప్రవచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన రుక్మిణీ కళ్యాణం సప్తాహం ఆహుతులను ఆలరించింది. వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య సహాయ సహకారంతో జరుగుతున్న సప్తాహం 5వ రోజు కార్యక్రమంలో వేద ప్రచారకులు, హిందూ దర్మ ప్రచారకులు సుగ్గున శ్రీ రాములు, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య సలహాదారులు వి.వి సుబ్బారావు, కామేశ్వర్రావు, జడ్జి క్రిష్ణమూర్తి, ఎన్జీఓస్కాలనీ సంఘం కార్యవర్గ సభ్యులు ఎం.పి.ఎన్ వర్దని, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు, వేద భూమి కార్యవర్గ సభ్యులు తాతాజీ, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తిలు పాల్గొని సప్తాహం కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ప్రవచన కర్త గాజుల సత్యనారాయణ ను శాలువాతో సత్కరించారు.



# దరఖాస్తు కేంద్రాల వద్ద ఇబ్బందులు లేకుండా చూడాలి

**● కాలనీల వాసులకు దరఖాస్తులు అందుబాటులో ఉంచాలి ● బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులను కోరారు. అవసరమైన ప్రతి ఒక్కరికి దరఖాస్తులు అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన కేంద్రంలో కార్పోరేటర్ లచ్చిరెడ్డి, జిహెచ్ఎమ్సి డిప్యూటీ కమీషనర్ రవీందర్లు పాల్గొని లబ్దిదారులకు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కోసం కాలనీల వాసులు పెద్ద ఎత్తున హాజరువుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తు అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీల వాసులకు కావాల్సిన సంపూర్ణమైన సమాచారాన్ని సిబ్బంది అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్సి విఓ యాదగిరి, వార్డ్ ఇన్చార్జ్ శ్రీనివాస్గౌడ్, పార్టీ నాయకులు కామేష్, చిన్నయాదవ్, కౌశిక్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం

## కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయ శంకర్ కాలనీ బ్లాక్ నెంబర్ 164లో నివసించే సునీత (55) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కటిక రవి, దేవేందర్, ఫజల్, తులసిరామ్ తదితరులు ఉన్నారు.

# ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు మూర్తికి శుభాకాంక్షలు

## శాలువాతో సత్కరించిన వి.వి. సుబ్బారావు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన వనస్థలిపురం భక్త సమాజం అద్యక్షులు, ఆధ్యాత్మిక సేవకులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తికి శుభాకాంక్షల వెల్లువ సాగుతోంది. పలువురు పెద్దలు, ఆధ్యాత్మిక వేత్తలు, సామాజిక సేవకులు మూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు శాలువాలతో సత్కరిస్తున్నారు. అందులో భాగంగా గురువారం రాత్రి బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్, రంగస్థల కళాకారుల అభిమాన సమఖ్యలకు సలహాదారులుగా ఉన్నటువంటి పెద్దలు వి. వి. సుబ్బారావు ఎన్జీఓస్కాలనీలోని శ్రీ చంద్ర కళా వేదికపై మూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దలు తనను అభినందించి శుభాకాంక్షలు తెలుపడం సంతోషదాయకమంటు మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా పాలన అభయహస్తానికి విశేష స్పందన



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ;ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ బ్యాంక్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కోసం లబ్ధిదారులు బార్లు తిరారు. జిహెచ్ఎంసి ఏఈ విజయ్ ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దరఖాస్తులను సమర్పించే వారిని క్రమ పద్ధతిలో నియంత్రిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారు . ఆయన ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు సమన్వయం పాటించి దరఖాస్తు పత్రాలను అందించారు. ప్రజా పాలన లో భాగంగా రెండవ రోజు శుక్రవారం 524 మంది దరఖాస్తులను సమర్పించినట్లు ఏ ఈ విజయ్ తెలిపారు.

**ప్రకటన:**

పట్టాదార్ పాస్ బుక్ (పట్టా నెం: 396) మరియు సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు పోయినది. రామారావు శ్రీరామనేని, S/o. విజయ్ కుమార్ బాబు శ్రీరామనేని, నివాసం: 8-2-293/82/A/548/A/17, రోడ్ నెం: 32, జూబ్లీహిల్స్, షేక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ - 500033. నా పట్టాదారుని పాస్ బుక్, సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు హైదరాబాద్ లో ఇల్లు మారుతున్నప్పుడు పోయినది. (పట్టా నెం: 396) (సర్వే నెం: 3/1, 36/1, 40, 43-1, 5, 6-2, 7/2 మరియు 9-2/1 మొత్తం భూమి 35.57 ఎకరాలు) ఇట్టి పట్టాదార్ పాస్‌బుక్ మరియు సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు ఎవరికైనా దొరికినచో, దయచేసి పైన పేర్కొన్న చిరునామాకు అందజేయగలరు లేదా మొబైల్ నంబర్: 90002 43454 కు కాల్ చేయండి.

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం

## - కార్మికుల ఆర్థిక పురోభివృద్ధికి సహకరిద్దాం

● వనస్థలిపురం ఆల్ ఇండియాహ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాలో వస్త్ర ప్రియుల సందడి ● చేనేత వసాత్రలు - హస్త కళలకు కాలనీల వాసుల నుంచి అనూహ్య స్పందన ● చేనేతలను కాలనీల వాసులు ఎంతగానో ఆదరిస్తున్నారు ● ఎగ్జిబిషన్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభారతీయ సంస్కృతిలో చేనేత వస్త్రాలు, హస్త కళలకు చేతి వృత్తులకు ఎంతో ప్రత్యేకత ఉంది. నేటికి వాటిపై వన్నె తగ్గలేదు. చేనేత కార్మికులు కుటుంబంతో సహా ఎంతో నైపుణ్యంతో తయారు చేసే వస్త్రాలు అందానికి, దర్పానికి దోహదపడతాయి. చేనేత వస్త్రా లపై మక్కువ తగ్గలేదు. అలాంటి వస్త్ర ఉత్పత్తులకు వనస్థలి వాసుల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. అందులో భాగంగానే వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రహదారిలో ఉన్న హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ వస్త్ర ప్రియులతో సందడిగా మారింది. మేళాను కాలనీల వాసులు ఎక్కువ సంఖ్యలో సందర్శించి తమకు నచ్చిన వస్త్రాలు, కళాకృతులను ఎంపిక చేసుకొని కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ప్రియులు, కాలనీల వాసు నుంచి మేళాకు మంచి స్పందన వస్తుందని, మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇతర ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మేళా అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు.

# సమస్య ఏదైనా నా దృష్టి తీసుకొస్తే పరిష్కరిస్తా

### -కార్పోరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:హస్తినావురం డివిజన్ పరిధిలో ని కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృఎద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని అన్నారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో జిహెచ్ఎంసి ద్వారా మంజూరైన 30 లక్షల రూపాయలు నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులకు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాలతో పనులు చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృఎష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృఎష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు .ఈ కార్యక్రమంలో తీగల అమర్నాథ్ రెడ్డి ,నరసింహారెడ్డి ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మమతా, మల్లేష్ గౌడ్ ,రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్‌లో ఓపెన్ జిమ్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని పటేల్ కుంట పార్క్ అభివృఎద్ధి పనులలో భాగంగా హెచ్ఎండిఏ ఈఈ పద్మ , డిఈ జగన్మోహన్, ఏఈ సంధ్య తో కలిసి ఓపెన్ జిమ్ పనులను స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కులో వాకింగ్ ట్రాక్ పనులు, వాటర్ సమస్య ఉండడం వలన బోరు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పటేల్ కుంట పార్కులో మౌలిక వసతుల కలపనకు పెద్దపీట వేసినట్లు తెలిపారు.

## అయోధ్య శ్రీ రాముల వారి అక్షంతల స్వాగత కార్యక్రమంలో భజరంగ్ దళ్, బీజేపీ నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ పుణ్య క్షేత్రం నుండి వచ్చిన శ్రీ రాముల వారి అక్షింతలు సీతాఫలమండికి చేరుకున్నాయి. జనవరి 1 నుండి ప్రతి కుటుంబానికి అందజేస్తామని నగర బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఎ.ఎస్. భాస్కర్ గిరి అన్నారు. శుక్రవారం రోజున ఉదయం 6 గంటలకు అక్షింతల స్వాగత కార్యక్రమంలో నగర బీజేపీ నాయకులు భాస్కర్ గిరి, యుధవీర్, సురేందర్, అనిల్, సందీప్, యశ్వంత్, భజరంగ్ దళ్ నాయకులు అనిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ గిరి మాట్లాడుతూ ఎందరో కరసేవకుల త్యాగ ఫలమే నేడు అయోధ్య లో శ్రీ రామ మందిర నిర్మాణానికి పునాది అని కొనియాడారు.



## బాల వీరుల త్యాగాలకు గుర్తుగా వీర్ బాల్ దివస్

హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : మతం మార్చుకోవాలంటూ 9 ఏండ్ల జోరవర్ సింగ్,7 ఏండ్ల పతేసింగ్లను మెఘల్ నవాబ్ వజీర్ ఖాన్ పెట్టిన చిత్రహింసలకు 1704 డిశంబర్ 26న వీరమరణం పొందారని గన్ఫౌండ్రీ కార్పోరేటర్ డా.సరేఖా ఓం ప్రకాష్ భీశ్వా వెల్లడించారు.ఈమేరకు డిశంబర్ 26 వీర్ బాల్ దివస్ను వురస్కరించుకోని సుల్తాన్ బజార్లోని డివిడీయన్ బాగ్ ,ఆర్య కన్య విద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈసందర్భంగా దళితమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీశ్వా ఓం ప్రకాష్, గోల్కోండ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు నిత్యాపారిక్ ,ప్రిన్సిపాల్ ఉమలతో కలిసి కార్పోరేటర్ మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి పిలువు మేరకు దేశ వ్యాపితంగా వీర్ బాల్ దీవస్ను పాఠశాలల్లో జరువుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ బాల వీరులు ధర్మం కోసం ,దేశం ఔన్యత్యం కోసం పసి ప్రాయంలోనే ప్రాణాలు విడిచిన చరిత్ర నేటితరం విద్యార్థులకు తెలియాలని నొక్కి చెప్పారు.ప్రతి ఏటా డిశంబర్ 26న వీర్ బాల్ దివస్ను పాఠశాలల్లో గొప్పగా జరువుకోవాలని పిలువు నిచ్చారు.దేశం పట్ల భక్తి,ధర్మరక్షణ కోసం పోరాటం చేసేందుకు యువత నిత్యం సిద్దంగా ఉండాలని పేర్కోన్నారు.అనంతరం వ్యాసరచన,వక్ర్తుత్వ పోటీల్లో విజేతులుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు.

## అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలు పేదలకు అందజేస్తాం జగదీశ్వర్ గౌడ్



మియాపూర్,మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి పేదలకు సంక్షేమాన్ని అందిస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన మియవూర్ డివిజన్ నడిగడ్డ తండాలో పనితీరును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని,ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్న అధికారుల సహాయం తీసుకొని దరఖాస్తులను పూర్తి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంతో భక్తి భావంతో కూడుకున్నది అయ్యప్ప దీక్ష



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్ష చాలా కఠినమైందని, ఎంతో భక్తి భావంతో కూడుకున్నదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం 131-కుత్బుల్లావూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 రింగ్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ 131 డివిజన్ అధ్యక్షులు, గురు స్వామి దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడివూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దీక్ష తీసుకోవడంలో ఎంతో పరమార్థం దాగి ఉందని, ఇంద్రియ నిగ్రహంతో పాటు దైవారాధన వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ మహా పడివూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ కుత్బుల్లావూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్యప్రభ, 131 డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సురేందర్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, బిజిలి సాంబయ్య, అజయ్, వెంకట్, కల్పన, స్వాములు ఎం. వెంకటరమణ, ఇటికల శ్రీనివాస్, నర్సింగ్ రావు, కోటయ్య, బ్రిజేష్ మిశ్రా, ఏడుకొండలు, భాస్కర్ రాజు, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ జైన్, మల్లారెడ్డి, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జలమండలి ఇయర్ రౌండప్ 2023

- జలమండలి ఇయర్ రౌండప్ 2023
- ఓఆర్ ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 2 ప్రారంభం
- మ్యాన్ హెూల్ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక వాహనాలు
- తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో ఐఎస్‌వో ధ్రువపత్రం
- వినియోగంలోకి వచ్చిన కోకాపేట, దుర్గం చెరువు ఎస్టీపీలు
- కలుషిత నీరు, లీకేజీలు అరికట్టేందుకు కొత్త యంత్రం
- ఉద్యోగులు, కార్మికులకు ఆరోగ్య శిబిరాల నిర్వహణ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):కోటికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి సరఫరాతో పాటు మురుగు నీటి నిర్వహణ బాధ్యతల్ని జలమండలి నిర్వర్తిస్తుంది. పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సేవలను అందించడానికి తన పరిధిని మరింత విస్తరించుకుంటూ.. జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డులోపలి మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలకు సైతం తాగునీరు అందిస్తుంది. ఇక మురుగు శుద్ధి నిర్వహణలోనూ అధునాతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ సమర్థ సేవల్ని అందిస్తోంది. నగరంలో రోజూ ఉత్పన్నమయ్యే మురుగును వందశాతం శుద్ధి చేయాలనే లక్ష్యంతో అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్తగా 31 ఎస్టీపీలను నిర్మిస్తోంది. తక్కువ ధరకే వినియోగదారులకు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవల్ని అందిస్తోంది. మానవ రహిత మురుగు శుద్ధి, మ్యాన్ హోల్ క్లీనింగ్‌లో యంత్రాల వాడకం, మ్యాన్ హోల్ వ్యర్థాల తరలింపునకు సిల్ట్ కార్టింగ్ వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చింది.ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికను అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు పారదర్శకంగా సేవలు అందిస్తోంది. నగరంలో వరుసగా అయిదేళ్లు కరవు వచ్చినా.. తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేకుండా సుంకిశాల వంటి ప్రాజెక్టు రూపొందించి శరవేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తోంది. ప్రస్తుతం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా పయనిస్తోంది.

**ఔటర్ ప్రజల దాహార్తి తీర్చడానికి ఓఆర్ఆర్ ప్రాజెక్టు :** జీహెచ్ఎంసీ అవతల, ఔటర్ రింగు రోడ్డులోపలి ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసేందుకు ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ – 1 ద్వారా రూ. 613 కోట్ల వ్యయంతో కొత్తగా 164 రిజర్వాయర్లు నిర్మించడంతో పాటు 1571 కిలో మీటర్ల మేర పైపు లైన్ నెట్ వర్క్ వేశారు. దీనివల్ల 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీల పరిధిలోని 190 గ్రామాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఉన్న మొత్తం 4.36 లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందారు.

**ఓఆర్ఆర్ ఫేజ్ 2..** ఇక ఓఆర్ ఆర్ ఫేజ్ – 2 ప్రాజెక్టును మొత్తం రూ.1200 కోట్ల వ్యయంతో చేపట్టగా.. కొత్తగా 73 సర్వీసు రిజర్వాయర్లు (138 మిలియన్ లీటర్ల సామర్థ్యం), 2988 కిలో మీటర్ల మేర నూతన పైపు లైను నెట్ వర్క్ ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే మొత్తం 3.6 లక్షల కుటుంబాలు, 25 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది. ఓవరాల్ గా ఇందులో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీలు, 24 గ్రామ పంచాయతీలు లబ్ధి పొందుతాయి. దీన్ని రెండు ప్యాకేజీల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు.

**ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి...** ఇందులో మొత్తం 73 రిజర్వాయర్లను నిర్మిస్తుండగా.. ఇందులో దాదాపు అన్ని తుది దశకు చేరుకున్నాయి. 23 రిజర్వాయర్లను సోమవారం ఆయా ప్రాంతాల్లో సంబంధిత మంత్రులు, శాసన సభ సభ్యులు ప్రారంభిస్తారు. మొత్తం 2988 కిలో మీటర్ల పైపు లైన్‌కు గానూ.. 2032 కిలో మీటర్ల నెట్ వర్క్ నిర్మాణం పూర్తయింది.

**కలిగే ప్రయోజనాలు...** సరైన తాగునీటి సరఫరా లేని ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుంది. లో ప్రెషర్ సమస్య తగ్గిపోతుంది. ప్రస్తుతం 3 రోజులకోసారి నీరు సరఫరా అయ్యే ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీరు అందించవచ్చు. ప్రస్తుతం 75 నుంచి 100 మధ్య ఉన్న తలసరి నీటి సరఫరా.. 150 కి పెరుగుతుంది.

**తాగునీటి సరఫరాలో ఐఎస్ఓ ధ్రువపత్రం...** హైదరాబాద్ మహానగర వాసులకు తాగునీటి సరఫరాలో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలకు జలమండలికి ఐఎస్ వో–9001:2015 ధ్రువ పత్రం మరోసారి లభించింది. ఈ ధ్రువీకరణను మరో 3 ఏళ్లు పొడిగిస్తున్నట్లు జియో టెక్ గ్లోబల్ సర్టిఫికెట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తెలియజేశారు. దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని జలమండలి అధికారులకు పంపించారు. జలమండలికి ఐఎస్ వో ధ్రువపత్రం మొదటి సారి 2017 జులై లో రాగా.. దాని కాలపరిమితి 2020 జులై వరకు ఉండేది. తర్వాత దాన్ని 2023 జులై వరకు మరోసారి పొడిగించారు. అయితే తాజాగా దాన్ని మూడోసారి మూడేళ్ల వరకు పునరుద్ధించారు. 2026 జులై వరకు ఇది వర్తించనుంది. జలమండలి నదుల నుంచి నీటిని సేకరించింది మొదలు వినియోగదారులకు సరఫరా చేసే వరకు అనగా.. నిల్వ చేయడం, శుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్, పంపింగ్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్, మొదలగు వాటిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నందుకు ఈ ధ్రువపత్రాన్ని అందజేశారు.

**మురుగునీటి నిర్వహణలో...** మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ, పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, సిబ్బంది ఆరోగ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలకు గానూ పారిశుద్ధ్య నిర్వహణలో జలమండలి అంబర్‌పేట్ ఎస్టీపీకి ఐఎస్వో ధ్రువపత్రం లభించింది. క్వాలిటీ మేనేజ్ మెంట్ – ఐఎస్వో 9001–2015, ఎన్విరాన్ మెంటల్ మేనేజ్ మెంట్ సిస్టం – ఐఎస్వో14001–2015, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్ మెంట్ – ఐఎస్వో 45001–2018 అనే 3 విభాగాల్లో ధ్రువపత్రం వచ్చింది.

**అందుబాటులోకి వచ్చిన రెండు ఎస్టీపీలు..** హైదరాబాద్ లో మురుగు నీటి శుద్ధి కోసం చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టుల్లో భాగంగా నిర్మించిన ఎస్టీపీల్లో రెండు ప్రారంభమయ్యాయి. కోకాపేట్ లో 15 ఎంఎల్డీల సామర్థ్యం, రూ.41 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎస్టీపీని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తేది: 01.06.2023 న ప్రారంభించారు.

ఇక దుర్గం చెరువు ఎస్టీపీని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తేది : 25.09.2023న ప్రారంభించారు. 7 ఎంఎల్డీల సామర్థ్యం, రూ. 35.11 కోట్ల వ్యయంతో ఈ నిర్మితమైంది. వీటి వల్ల చుట్టు పక్కల ప్రాంతాల్లో వెలువడే మురుగు నీటిని శుద్ధి చేస్తున్నారు. ఇవి కాకుండా.. మిగతా ఎస్టీపీలు తుది దశలో ఉన్నాయి.

**వంద శాతం మురుగు శుద్ధి దిశగా అడుగులు..** హైదరాబాద్ మహా నగరంలో రోజూ ఉత్పన్నమయ్యే మురగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దీని కోసం రూ.3866 కోట్ల వ్యయంతో 1259.5 ఎంఎల్‌డీల సామర్థ్యం గల కొత్తగా 31 మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మిస్తోంది. వీటి నిర్మాణ బాధ్యతను జలమండలిపై పెట్టింది. వీటిని మొత్తం 3 ప్యాకేజీల్లో నిర్మిస్తున్నారు. 1) ప్యాకేజీ– లో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1230.21 కోట్లతో 8 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 402.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు. 2) ప్యాకేజీలో రాజేంద్రనగర్, ఎల్బీ నగర్ సర్కిల్ ప్రాతాల్లో రూ.1355.33 కోట్లతో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ 480.50 ఎమ్ఎల్‌డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు. 3) ప్యాకేజీ– లో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ ప్రాంతాల్లో రూ.1280.87 కోట్ల వ్యయంతో 17 ఎస్టీపీలను ఏర్పాటు చేసి, ఇక్కడ 376.5 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు.ఈ ఎస్టీపీలన్నీ.. అందుబాటులోకి వస్తే.. రోజూ ఉత్పన్నమయ్యే మురుగును వంద శాతం శుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్ .. దక్షిణాసియాలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది.

**వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలు ప్రారంభం...**




మ్యాన్ హోల్ శుభ్రం చేసిన తర్వాత అందులో నుంచి తీసిన వ్యర్థాలు (సిల్ట్) ఎప్పటికప్పుడు అక్కడి నుంచి తొలగించేందుకు జలమండలి నూతన వాహనాలను తీసుకువచ్చింది. వీటిని మురుగు వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలు అంటారు. మొత్తం 162 కొత్త వాహనాల్ని గాంధీ జయంతి నాడు లబ్ధిదారులకు అందజేశారు. దీని వల్ల దాదాపు 500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. పలువురు దళిత కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఈ పథకం ముఖ్యోద్దేశం. దీని వల్ల ఆయా కుటుంబాలకు జీనోపాధి లభించడంతో పాటు ఆర్థికంగానూ స్థిర పడే అవకాశముంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన 162 మందిని అధికారులు ఎంపిక చేశారు. జలమండలి పరిధిలో ఉన్న 162 సెక్షన్లలో.. సెక్షన్ కు ఒకటి చొప్పున వీటిని కేటాయించనున్నారు. జలమండలి గతంలోనూ ఇలాంటి చర్యలే చేపట్టింది. 2017 లో ప్రవేశపెట్టిన సీవర్ జెట్టింగ్ యంత్రాలకు పలువురు కార్మికుల్ని యజమానులను చేసింది.

**కలుషిత నీరు కనిపెట్టేందుకు** ;కలుషిత నీరు, లీకేజీలు అరికట్టడానికి జలమండలి క్విక్ ఇన్స్పెక్షన్ వాటర్ పొల్యూషన్ సిస్టం (క్యూఐడబ్ల్యూపీఎస్) అనే యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీన్ని పైప్ ఇన్ స్పెక్షన్ కెమెరా సిస్టం అని కూడా అంటారు. దీని ద్వారా కలుషిత నీటి సరఫరా, లీకేజీ లను త్వరగా గుర్తించవచ్చు. బ్యాటరీతో నడిచే ఈ యంత్రానికి 120 మీటర్ల పొడవైన పైపు ఉంటుంది. దానికి లైట్ తో కూడిన ఒక కెమెరా ఉంటుంది. పైన మానిటర్ ఉంటుంది. యంత్రం పైపునకు ఉన్న కెమెరాను సమస్య గుర్తించిన పైపు లైన్ / మ్యాన్ హోల్‌లోకి పంపిస్తారు. దాన్ని ఆపరేట్ చేసే సిబ్బంది పైన మానిటర్ ద్వారా పర్యవేక్షిస్తారు. దీంతో సమస్య ఎక్కడుందో సులభంగా తెలుసుకోవచ్చు. దీన్ని రిమోట్ తో కూడా ఆపరేట్ చేయవచ్చు. వీడియో రికార్డు చేయడానికి అందులో మెమొరీ కార్డు సౌకర్యం సైతం ఉంది. బ్యాటరీని ఛార్జ్ చేయడానికి 3 నుంచి 4 గంటలు పడుతుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే.. 48 గంటల వరకు ఆగకుండా పనిచేస్తుంది.

**ఉద్యోగులకు ఆరోగ్య శిబిరాల నిర్వహణ ...** జలమండలి ఉద్యోగులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. వీటిని ఆయా తేదీల్లో మొత్తం 24 రోజుల పాటు నిర్వహించారు. ఒక్కో దఫా ఇందులో సీబీపీ, ఈసీజీ, 2డీ ఈకో, టీఎంటీ, చెస్ట్ ఎక్స్ రే వంటి వాటితో కలిపి మొత్తం 21 రకాల పరీక్షలు చేశారు. అంబం పేట్ ఎస్టీపలో పారిశుద్ధ్య కార్మికుల సైతం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.







# మాల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ సామకు కేటాయించాలి

● పార్టీ పటిష్ఠత, నాయకులు, కార్యకర్తల సమన్వయంలో రంగారెడ్డి విశేష కృషి ● పార్టీ కోసం కష్టపడిన వారిని అధిష్టానం గుర్తించాలి ● బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జి. వాసుచౌదరి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ ను బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డికి కెటాయించాలని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జి. వాసు చౌదరి పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీని పటిష్టం చేయడంతో పాటు నిరంతరం ప్రజల మధ్య ఉంటు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సామ రంగారెడ్డికి టికెట్ కెటాయించడం ద్వారా పార్టీ కోసం పని చేసే వారికి తగిన ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుందని ఆయన ఆకాంక్షించారు. పార్టీ కోసం పని చేసిన సామ రంగారెడ్డిని పార్టీ నాయకత్వం ఇప్పటికే గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ కెటాయించడం జరిగిందని, ఆ క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమించి గెలుపుకోసం అహర్నిశలు కష్టపడ్డారని అయినా కూడా ప్రత్యర్థి దనప్రవాహం మూలంగా ఓడి పాయినా కూడా పెద్ద ఎత్తున ఓట్లు సాధించడం జరిగిందని వాసు గుర్తు చేశారు. గత 16 సంవత్సరాలుగా ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, బిజెపి అధిష్టానం ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని విజయవంతం చేసిన సామ రంగారెడ్డికి మాల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ కెటాయిస్తే పార్టీలో క్రమ శిక్షణ గల్గిన కార్యకర్తగా, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీ గెలుపుకోసం మరింత కష్టపడి పని చేస్తారన్నారు. ఇప్పటికే ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, సామ రంగారెడ్డి అభిమానులు మాల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి సామ రంగారెడ్డినే పార్టీ అధిష్టానం బరిలోకిదింపుతుందనే ఆశాభావంలో ఉన్నారని ఈ సందర్భంగా వాసు చౌదరి అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పీజేఆర్ సేవలు చిరస్మరణీయం

-యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ సురేంద్ర యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పేదప్రజల పెన్నిధి, ప్రజల ఆశాజ్యోతి దివంగత పి.జనార్దన్ రెడ్డి సేవలు జీవితాంతం మరిచిపోలేమని యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. పీజేఆర్ 18 వ వర్ధంతి పురస్కరించుకొని వేంకటగిరి లో పీజేఆర్ విగ్రహం కి పూజలు నిర్వహించారు. అనంతరం జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యులు, అభిమానులు తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం లో అఫ్జల్ ఖాన్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం పేరిట విచ్చలవిడిగా వ్యవహారించే వారిమీద ప్రత్యేక నిఘా ఉంచాలి

-భజరంగ్ సేనా రాష్ట్ర సంఘం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరం పేరిట నగరంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా విచ్చలవిడిగా డ్రగ్స్,గంజాయిని క్లబ్,రిసార్ట్సు,పబ్స్,హోటల్ యాజమాన్యాలు ప్రొత్సహించకుండా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బజరంగ్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సనాతన ధర్మంను ప్రొత్సహించాలని,భారతీయ సంస్కృతి,సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్న ఉగాది పండుగ భారతీయులకు నూతన సంవత్సరంగా భక్తి,భారతీయ సాంప్రదాయం పద్ధతిలో జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎస్.రజిని,ఎం. మనోజ్,సునీల్ అగర్వాల్,కాజల్,ఖుష్బూ,ప్రాచీ జైన్,అభినయ్ తివారి,వీరేందర ఆవస్థీ,శైలజా,సౌరభ్ తివారి, ఎస్.కె. వర్మ,ప్రవీన్ యాదవ్,రామేశ్వర్ మిశ్రా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం పథకాల దరఖాస్తు ఫారాలను పంపిణీ

కార్వాన్ కాంగ్రెస్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లంగర్‌హౌజ్ డివిజన్‌లోని కాళిదాస్‌పురాలో నిర్వహించిన కార్యక్రమంలో అభయహస్తం పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను కార్వాన్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కురకుల కృష్ణ,చంటీ బాబు,ఆకుల చంద్రశేఖర్,పప్పి తదితరులు పాల్గొని స్థానిక ప్రజలకు ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరు తప్పని సరిగ్గా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహాను సత్కరించిన పోస్టులాన్ అసోసియేషన్ ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏస్సీ,ఏస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సైదులు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ్మాను సంగారెడ్డిలో మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న లెక్చరర్లు ఏదుర్కొంటున్న సమస్యలపై తగిన దృష్టిని కేంద్రీకరించి, ఏస్సీ,ఏస్టీ ఉద్యోగులకు తగిన న్యాయం చేసేందుకు పాటుపడాలని వారు విన్నవించారు.



# ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, ఆరు గ్యారంటీల అమలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునేందుకు జనం పోటెత్తుతున్నారని దరఖాస్తుల స్వీకరణ వేళ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సూచించారు.



శుక్రవారం 12వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 కమ్యూనిటీ హాల్ లో ప్రజా పాలన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పరిశీలించి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా కృాఎషి చేయాలన్నారు. ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ దాసయ్య, ఆఫీస్ అసిస్టెంట్ మంజుల, ఇతర అధికారులు, సిబ్బంది, స్థానిక డివిజన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీల పథకాలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అర్హులందరికీ ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృాఎషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో,మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన లబ్దిదారులు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులు దరఖాస్తులు సమర్పించే సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్లు అందించాలన్నారు. రేషన్ కార్డు లేకున్నా ఆధార్ కార్డు అందించాలన్నారు. దరఖాస్తులు సమర్పించిన వారు రశీదులు పొందాలన్నారు. 6 జనవరి, 2024 తేదీ వరకు డివిజన్ లో ఏర్పాటుచేసిన కేంద్రాలలో దరఖాస్తులను స్వీకరించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, సంబంధిత అధికారులకు రాగం ఆదేశించారు.

**దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన పత్రాలు:**

1. ఆధార్ కార్డ్ జిరాక్స్ 2. తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ 3. ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో

ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పద్మారావు, బసవయ్య, గోపాల్ యాదవ్, గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, జమ్మయ్య, యోగి, సుభాష్ రాథోడ్, సౌజన్య, భాగ్యలక్ష్మి, శశికళ, సుధారాణి, మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు గంగాధర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రిక ప్రసాద్ గౌడ్,జహంగీర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను ప్రజల వద్దకు తీసుకరావడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

### ఓబిసి అధ్యక్షులు గజ్వేల్ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: అధికారులను ప్రజల వద్దకు తీసుకరావడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు గజ్వేల్ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని 9వ డివిజన్‌లో శుక్రవారం రెండో రోజు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..10 ఏళ్లు బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హ మీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజాపాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు అందజేసి..పథకాలను సద్వినియోగం చేసుకోండి

### పురానాపుల్ డివిజన్ కార్పోరేటర్ సున్నం రాజమోహన్



చార్మినార్, మేజర్ న్యూస్: పురానాపూల్ డివిజన్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ లబ్ధిదారులకు ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తు ఫారాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మజ్లీస్ నాయకులు ప్రమోద్ కుమార్ జైన్. అంజద్ ఖాద్రి, హబీబ్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ తమ డివిజన్ ప్రజలందరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యానికి పథకాలను దరఖాస్తు చేసి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు భూ ఆక్రమణలపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ఫిర్యాదు

### - బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.గోపాల్రావు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రస్తుతం మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిచిన ప్రేమ్ సాగర్రావు తాము కట్టుకున్న ప్లాట్లలోని నిర్మాణాలను కూల్చి వేస్తూ ,ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఉద్యోగ్ ,దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.గోపాల్ రావు ,ఇతర సభ్యులు డిప్యూటి సిఎం బట్టి విక్రమార్కను తన నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లు బట్టీ విక్రమార్కను శాలువ,పూలమాలలతో సత్కరించి ,అభినందించారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్రావు పది సంవత్సరాలుగా చేసిన భూకబ్జాల పత్రాలు,తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సమగ్ర నివేధికను డిప్యూటి సిఎంకు అందజేశారు.మేడ్చెల్,మల్కాజిగిరి జిల్లా సరిహద్దులోని వంపుగూడా గ్రామంలోని 62 ఏకరాల భూముల్లో వేసిన వెంచర్లో ప్లాట్స్ కొనుగోలు చేశామని తెలిపారు.ఈ భూముల సర్వే నెంబర్లు వరుసగా 639,643.644,647,648,654 ఉన్నాయని వెల్లడించారు.ప్లాట్లలో తాము కట్టుకున్న నిర్మాణాలను సైతం తన అనుచరులతో కూల్చి వేశాడని డిప్యూటి సిఎంకు వివరించారు. తమను సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లుగా ఉద్యోగ్,దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధానకార్యదర్శి జి.గోపాల్రావు తెలిపారు.

# సాయి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని సాయి నగర్ కాలనీలో శుక్రవారం కాలానీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కు పలు సమస్యలపై వివరించగా, అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణ పనులను

### పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడుతున్న ప్రతిసారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు , ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, జనార్దన్ రెడ్డి,పద్మారావు,నటరాజ్ ,గోపాల్ యాదవ్, గడ్డం రవి యాదవ్, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్ దితరులు పాల్గొన్నారు.

# కందిగూడలో మండల పూజకు హాజరైన పరమేశ్వర్‌రెడ్డి



కాప్రా సర్కిల్ కందిగూడలోని శ్రీ మహంకాళి నల్లపోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మండల పూజా ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన మండల పూజకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ బాధ్యుడు మందుముల పరమేశ్వర్రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి గారు,గరిక సుధాకర్ గారు, డివిజన్ అద్యక్షులు నాగ శేషు గారు, పాకాల రాజు గారు ,అల్లూరయ్య ,శ్రీధర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ ,టిల్లు యాదవ్, నాగరాజ్, విట్టల్, సాయి కిరణ్ యాదవ్,లింగం, రాకేశ్ యాదవ్,శివ, పవన్,రాజు, సతీష్,శ్రీకాంత్ తదతరులు పాల్గొన్నారు.

# శ్రీద వరాళి చదలవాడ కూచిపూడి రంగప్రవేశం ఆకట్టుకునేలా ..

## హాజరైన భారత మాజీ ఉప రాష్ట్రపత్రి ఎం.వెంకయ్యనాయుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్: నవయువ ప్రతిభ అద్దుకున్న భారతీయ సంప్రదాయం...కాలాలకతీతమని చాటిచెప్తూ నవ కాంతులీనింది. కనువిందైన కూచిపూడి నృత్యం కట్టిపడేసింది. డా.రామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీద వరాళి చదలవాడ కూచిపూడి రంగప్రవేశం ఆద్యంతం ఆకట్టుకుంది. వినాయక నిను విన అంటూ విఘ్ననాయకుని అనుగ్రహం కోరుతూ ఆ యువ కూచిపూడి నర్తకి తొలి నాట్య ప్రదర్శన ప్రారంభమైంది. సంగీత సామ్రాజ్య సంచారినీవని సరస్వతీదేవిని స్తుతిస్తూ సాగింది, సొగసుగా మృదంగ తాళంలో త్యాగరాయ కీర్తనకు నర్తనగా జతయింది. కళయా యశోదె తరంగమై చిన్నికృష్ణుని, తల్లి యశోదల అనుబంధంలా ఊయలూగింది. సత్యభామ లేఖకు నృత్యాక్షరాలై మెరిసింది. తిల్లానా అంటూ కృష్ణ అనురాగలీలకు అద్దం పట్టింది. వగలాడిజావళిలో జాణతనంపై అసూయను రంగరించింది...అలా అలా తన్మయత్వంలో ఓలలాడిస్తూ...శివపంచాక్షరి మంగళం పాడింది. ఆద్యంతం అలరించేలా సాగిన ఈ ఆరంగేట్రం అహుతుల హర్షధ్వానాలు అందుకుంది. పుట్టగానే పరిమళించినట్టు అలరించిన శ్రీదపై ప్రశంసల జల్లు కురిసింది. యువ నర్తకిని తీర్చిదిద్దిన ఆమె గురువు కళారత్న ఎ.బి.బాలకొండలరావు అభినందనలు అందుకున్నారు. అంతకు ముందు ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉప రాష్ట్రపత్రి ఎం.వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు రఘు రామ క్రిష్ణంరాజు కూడా మాట్లాడారు. అనంతంరం రామినేని ఫౌండేషన్ ఛైర్మన్ ధర్మప్రచారక్ రామినేని మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తూ కూడా భారతీయ సంప్రదాయ నృత్యరీతుల పట్ల మక్కువతో సాధన చేస్తున్న శ్రీద లాంటి యువతులు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని, అలాంటివారిని ప్రోత్సహించడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్డీఓ మాజీ ఛైర్మన్ డా.సతీష్రెడ్డి, సినీ దర్శకులు కె.రాఘవేంద్రరావు, మాజీ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, సినీ నృత్యదర్శకులు కె.వి.సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

# బండారు లక్ష్మారెడ్డికి ఘన సన్మానం



ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బండారు లక్ష్మారెడ్డి గారిని కావు కులాల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ రెడ్డి శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాప్రా కావు కులాల అభివృద్ధికి, భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మరియు కుల పెద్దలతో కలిసి పూల బొకే, శాలువాలు మరియు దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దాసరి ప్రసాద్, కోశాధికారి వి నాగు, మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు జీవిఎన్ రావు, నానాజి, ఎల్ కె నాయుడు, పులి సత్యనారాయణ, కొల్లా రామారావు, ఉంగరాల నాయుడు, జయరాం ప్రసాద్, శేషు, కొండేటి బాలు, రవికుమార్, బాబు సీఏ, మరియు తదితర కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణం

- అధికారులు తూతూ మంత్రంగా చర్యలు
- తిరిగి యథేచ్ఛగా అక్రమ కాంపౌండ్ వాల్ గోడ నిర్మాణం
- ఆ ప్రక్కకు తొంగి చూడని అధికారులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పేదోడు తనకున్న 60 గజాలలో ఇంటి నిర్మాణం చేపడితే సవాలక్ష అనుమతులు కావాలని ఇబ్బంది పెట్టే అధికారులు, బడా బాబులు చట్టాన్ని తమ చుట్టంగా చూసే కబ్జాదారుల అక్రమ నిర్మాణాలకు మాత్రం అధికారులు ఎర్ర తివాచీ పరుస్తున్నారనే ఆరోపణలు నిత్య కృాఎత్యమయ్యాయి. కూకట్ పల్లి మండల పరిధిలోని ఆల్విన్ కాలనీ రెండవ ఫేస్ బస్టాండ్ ఆనుకొని ఉన్న ప్రధాన రహదారిలోని సర్వే నెంబర్ 276 లో గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి భారీ నిర్మాణాన్ని చేపట్టారు. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన అధికారులు ఆ పక్క కూడా చూడకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో స్థానికులు ఈ అక్రమ నిర్మాణం గురించి మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. కబ్జాదారులు ఇచ్చే ఆమ్యామ్యాలకు అలవాటు పడిన అధికారులు తూతూ మంత్రంగానే కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతలు జరిగిన మరుసటి రోజే అక్రమ నిర్మాణదారులు కూల్చివేసిన ప్రదేశం కనిపించకుండా పట్టాలను కప్పి, యదెచ్చుగా లోలోపల నిర్మాణం పూర్తి చేశారు. అక్రమ నిర్మాణదారులు మండలాధికారులకు అమ్యామ్యాలు అప్పగించి, రాత్రికి రాత్రి అపార్ట్మెంట్ చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మాణం చేపట్టి నట్లు స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరోసారి మండలాధి కారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోక పోవడం పట్ల అధికారులకు అందాల్సినవి అంది ఉంటాయని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సరసమైన ధరలతో ఫర్నిచర్ అందిస్తున్న "రాయల్ ఫర్నిచర్"




హైదరాబాద్, మేజర్న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటికి ఫర్నిచర్ అనేది ఎంతో అవసరంగా మారింది. ప్రతి ఒక్కరు ఖర్చుకు వెనుకాడకుండా తమ తమ ఇండ్లలో ఫర్నిచర్తో ఎంతో అందంగా అలంకరించుకొని తీర్చిదిద్దుకుంటున్నారు. సోఫాలు, డైనింగ్ టేబుల్, మంచాలకు లక్షల్లో ఖర్చు పెట్టి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఒకరిని చూసి ఒకరు ప్రెస్టేజీకి పోయి అప్పులు చేసి మరీ లక్షలు పోసి ఖరీదైన ఫర్నిచర్ కొనుగోలు చేయడం షరా మామూలు అయిపోయింది. ఇటువంటి పరిస్థి తుల్లో సామాన్యులకు తగ్గట్టుగా వారికి సరిపడే బడ్జెట్లో ఫర్ని చర్ను అందజేయడమే లక్ష్యమని రాయల్ ఫర్నిచర్ యజమాని సయ్యద్ షాహెద్ అంటున్నారు. వివరాల్లోకెళితే బోరబండ అల్లాపూర్ బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్డులో నెలకొల్పిన రాయల్ ఫర్నిచర్ షాప్కు వెళితే సామాన్యులకు తగ్గట్టుగా అన్ని రకాల ఫర్నిచర్ సోఫాలు, మంచాలు, డైనింగ్ టేబుల్, షోకేస్, కుర్చీలు వివిధ రకాలైన ఫర్నిచర్ సామానులు సరసమైన ధరలకు డిస్కౌంట్లతో అందించడానికి రాయల్ ఫర్నిచర్ షాప్ అందుబాటులో ఉంది. ఈసందర్భంగా షాప్ యజమానులు సయ్యద్ షాహెద్, సయ్యద్ సద్దామ్, సయ్యద్ సోహెల్లు మాట్లాడుతూ అందమైన, నాణ్యమైన ఫర్నిచర్ను ప్రజలకు అందించడమే మా లక్ష్యమని, లాభాపేక్షతో కాకుండా అందుబాటు ధరలతో ప్రతి పండుగలకు భారీ డిస్కౌంట్లతో అందిస్తున్నామని తెలిపారు. రాబోయే నూతన సంవత్సరం, సంక్రాంతి సంద ర్భంగా భారీ డిస్కౌంట్లతో అందిస్తున్నామని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఈసందర్భంగా తెలిపారు.

# ప్రజల నుంచి అపూర్వ స్పందన

## కె.పి. విశాల్ గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రజాపాలన సదస్సులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, గురుమూర్తి నగర్, రంగారెడ్డి నగర్, గాంధీనగర్ లో, 126 జగదిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, జగద్గిరిగుట్ట వార్డ్ ఆఫీస్ రాజీవ్ గృాఎహకల్పలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ప్రజా పాలన అభయహస్తం, ఆరు గ్యారెంటీల దరఖాస్తు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. దరఖాస్తు కేంద్రాలలో ప్రజలకు త్రాగడానికి మంచినీరు టాయిలెట్స్ సదుపాయాలు, క్యూ పద్ధతిలో వెళ్లడానికి భారీకేడ్ల ఏర్పాటు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు కేంద్రాలలో, ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను తెలిపారు. ప్రజలు దరఖాస్తుల కోసం దళారుల వద్దకు పోకుండా, కేంద్రాలలో అధికారుల వద్ద ఉచితంగా పొందవచ్చునాని తెలిపారు. ఎటువంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈ ప్రజాపాలన అభయ హస్తం, ఆరు గ్యారెంటీల దరఖాస్తు కేంద్రాలు వచ్చే నెల ఆరవ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. ప్రజలు కాలనీ, బస్తీల వారిగా వారికి కేటాయించిన కేంద్రాలలో, తేదీలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి రెండు నెలలకోసారి ఈ యొక్క ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 127 రంగారెడ్డి నగర డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరిక శివ, గరిగే రమేష్, మహమ్మద్ పాషా, షేక్ బాబు మియా, మాజీ వార్డ్ మెంబర్ పాషా, ఇర్ఫాన్, శన్ను, 126 జగద్గిరిగుట్ట డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కౌసల్య, దుర్గా ప్రసాద్, హనుమయ్య, దేవమ్మ, శ్రీదేవి, రుక్మిణి, లక్ష్మి మాధురి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన సెంటర్లను పరిశీలించిన పి విజయ రెడ్డి



ఖైరతాబాద్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సెంటర్లను పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,ఖైరతాబాద్ నియోజకవర్గ కార్పొరేటర్,కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరడం జరిగింది కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఈ నెల ఆరో తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం

## బల్దియా అధికారుల వెల్లడి



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్ పురా నియోజకవర్గంలోని దూద్ బౌలి డివిజన్లోని కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో బల్దియా అధికారులు రహీం, రమేష్, అరుణ తదితరుల బృాఎందం పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఆరవ తేదీ వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ సదుపాయాన్ని కాలనీవాసులందరూ సద్వినియోగం చేసుకొని, దరఖాస్తులు తమకు అందజేయాలని వారు కోంరు

# ప్రజా పాలన పత్రాల స్వీకరణ



ఖైరతాబాద్ న్యూస్ : ఖైరతాబాద్ డివిజన్ లోని పంజాగుట్ట ప్రతాప్ నగర్ కమిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు పత్రాలను ప్రజాపాలన సెంటర్ నుంచి ప్రజల దగ్గరి నుండి స్వీకరిస్తున్న సూపర్డెంట్ ఉప్పలయ్య .

# వినియోగదారులకు సేవలు అందించాలి

## శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : శుచి, శుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని శంభీపూర్ క్రిష్ణ తెలిపారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలో నూతనంగా ఏర్పాటు చేసిన తాజా టిఫిన్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యతమైన ఆహారని ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, వావిలాల పాక్స్ వైస్ చైర్మన్ విద్యానంద్ రావు, నాయకులు రవీందర్ నాయక్, నాయకులు శ్రీశైలం, కుమార్ నాయక్, యజమానులు, తదితరులు పాల్గొన్నారు.